

మూత పడిన పెదారికట్ల రైతు భరోసా కేంద్రం


2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 29 బుధవారం సంపుటి : 28 సంచిక : 131

# తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నేత స్వర్గీయ ఎన్టీఆర్

## - 101వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి పరిశీలకులు శాసనాల

అగ్ని న్యూస్,ఒంగోలు: విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా వెలుగొందుతున్న వేళ మంచి సంపాదన వదులుకుని ఆదరించిన ప్రజల బాగుకోసం రాజకీయ క్షేత్రంలో దిగి సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయం, తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం అన్నారు. టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ తెలుగు జాతి గుండె చప్పుడు, తెలుగు నేల, తెలుగు జాతి ఉన్నంత వరకూ తరతరాలుగా గుర్తుండి పోయే మహోన్నత వ్యక్తిఅని,బావి తరతరాలను ప్రభావితం చేసి, తెలుగు జాతికి మార్గదర్శకుడు అయ్యాడని, ఆ మహనీయుని త్యాగాలను అయన కొనియాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ, రాజకీయ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందారని అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు,అప్పటి కాంగ్రెస్ దుష్ట పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీని స్థాపించి నవమాసాల దశలోనే ఆంధ్రప్రదేశ్ అధికార పీఠాన్ని అధిష్టించి కుటిల రాజకీయాలకు సమాధికట్టి, రాజకీయాల్లోను, పరిపాలనలోను ఎన్టీఆర్ తనదైన శకాన్ని సృష్టించు కొన్నారని గుర్తు చేశారు.పరిపాలన రంగంలో అధికార వికేంద్రీకరణ చేపట్టి మండల వ్యవస్థ ను ఏర్పాటు చేసి తద్వారా పరిపాలన రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప పరిపాలన దక్షులు ఎన్టీ రామారావు అని అన్నారు.మదరాసీలుగా పిలవబడే తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్ అని, తెలుగుభాషకు పూర్వ వైభవం తెచ్చేందుకు తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించి తెలుగు భాషా వికాసానికి బాటలు వేసిన మహానీయుడని అన్నారు.విద్యాభివృద్ధికి ఎనలేని సేవలందించారని,రాష్ట్రంలోనే మొట్టమొదటగా పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో నెలకొల్పి స్త్రీలకు సమున్నత గౌరవమిచ్చిన నవయుగ వైతాళికుడు 2లో



### వన్యప్రాణుల దాడిలో ఇద్దరిని అదుపులో తీసుకున్న

## ఫారెస్ట్ అధికారులు

### - ఒక కారు, మూడు ఉడుములు స్వాధీనం



అగ్ని న్యూస్,గిద్దలూరు: వన్యప్రాణులపై దాడి చేసి వాటిని తరలిస్తున్న ముగ్గురిని దిగువమెట్ట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వంశీక్రిష్ణ అరెస్ట్ చేశారు.దిగువమెట్ట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వంశీక్రిష్ణ, సిబ్బంది సోమవారం గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యం లో వాహనాలు తనికి చేయుచుండగా స్విఫ్ట్ డిజైర్ కార్ ఏ పి నెంబెర్ గల వాహనంలో మూడు ఉడుములు, నలుగురు ముద్దాయిలను అదుపు లోకి తీసుకాగా ఒక ముద్దాయి పరారీ లో ఉన్నాడు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి



అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక సబ్ జైల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి ఆకస్మికంగా తనిఖీచేశారు.సబ్ జైల్ లో ఉన్న అన్ని వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను, సరుకుల నాణ్యత ను పరిశీలించారు. వారికి అందుతున్న ఆహారం, ఇతర సదుపాయములు మెడికల్ వసతులు, లైబ్రరీ, వెలుతురు, మంచినీరు వసతులను విచారణలో ఉన్న ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలే నేరాలకు దారి తీస్తాయని,తద్వారా వారి కుటుంబ సభ్యులు ఎంతో వేదన చెందుతారని తెలిపారు.ఎవ్వరు ఉద్రేకాలకు లోను కాకుండా సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.తద్వారా సమాజంలో, కుటుంబంలో శాంతి నెలకొంటుందని, అప్పుడే కుటుంబ అభివృద్ధికి సమాజ అభివృద్ధి మీద దృష్టి పెట్ట గలుగుతామని జడ్జి హితవు పలికారు. అరెస్ట్ బెయిల్ గురించి తెలియజేసారు. స్వతహాగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసును నిర్వహించటానికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. జైల్ అధికారుల ద్వారా సంబంధిత న్యాయసేవా సంస్థ కు అర్జీ పెట్టుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ కె.శ్యాంబాబు, గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, సబ్ జైల్ సూపరెండేంట్ యూ.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధన రావు జైల్ అధికారులు పాల్గొన్నారు. సందర్శన సమయమున సబ్ జైల్ నందు 12 మంది విచారణ ఖైదీలు ఉన్నారు.

## మూత పడిన పెదారికట్ల రైతు భరోసా కేంద్రం

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, కొనకనమిట్ల : సిబ్బంది లేకపోవడం తో మండలంలోని పెదారికట్ల రైతు భరోసా కేంద్రం మూత పడింది.మధ్యాహ్నం నుండి ఉన్న ఇద్దరు సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో రైతులు పశు పోషణ సలహాలు,సూచనలు తెలిపేందుకు సిబ్బంది లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సంబంధిత అధికారులు స్పందించి సిబ్బంది కొరత లేకుండా చూడాలని రైతులు, పశుపోషకులు కోరుతున్నారు.

## తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నేత స్వర్గీయ ఎన్టీఆర్

**మొదటి పేజి తరువాయి**

మన తారకరాముడని,మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించారని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33 శాతం, మహిళలకు 9 శాతం, ఎస్సీ రిజర్వేషన్లు 14 నుంచి 15 శాతం కు, ఎస్టీ రిజర్వేషన్లు 4 నుంచి 6 శాతానికి పెంచారని మైనారిటీ కమిషన్ ఏర్పాటుతో పాటు ఇలా అనేక రకాలుగా సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు. సహకార వ్యవస్థలోతొలిసారి సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు, తెలుగు గ్రామీణ క్రాంతి పథకం తొలిసారి ప్రవేశపెట్టి రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు వ్యవసాయ పొలాల్లో బోర్లు వేయించడం జరిగిందనిఅన్నారు. గురుకుల విద్యాబోధన, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు. క్యాపిటేషన్ ఫీజు రద్దు, నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్ కు కృష్ణా జలాల తరలింపు, తెలుగు లలిత కళాతోరణం, కళలకు, కళాకారులకు ప్రోత్సాహం అందించారని అన్నారు. రాష్ట్రానికి దేశానికి అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



అగ్ని న్యూస్, మార్కాపురం:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని పార్టీ నాయకులు కీర్తించారు. మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని ప్రపంచ నలుదిశలకు వ్యాపింప చేసిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కీర్తించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, సీనియర్ నాయకులు కనిగిరి బాలవెంకటరమణ, కౌన్సిలర్ నాలి కొండయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు,వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రుల అరాధ్య దైవం ఎన్టీఆర్ 101వ జయంతి కార్యక్రమం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఆనాడు బడుగు బలహీన వర్గాలు అందరు కూడా అన్ని రంగాలలో ఉండాలని భావించిన మహోన్నత వ్యక్తి ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని, బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు మార్గదర్శకుడని ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి మల్లికార్జున రెడ్డి, ముది రెడ్డి అశోక్ రెడ్డి, నల్ల రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,నల్ల రెడ్డి కృష్ణారెడ్డిపల్లె బోయిన ఎర్రయ్య, గుమ్మ గంగరాజు, గుమ్మ నాగార్జున, గుమ్మ బాలరాజు, గుమ్మ సుబ్బారావు, బత్తుల గంగరాజు కవలకుంట్ల యోహాను, కవలకుంట్ల నాగేంద్ర, ఎర్రయ్య, అబ్రహం, జనసేన పార్టీ నాయకులు దూదేకుల చిన్న కాసిం, ఖాజావలి, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## మార్కాపురం లో పోలీసుల కార్డన్ సెర్చ్

### - 13 ద్విచక్రవాహనాల స్వాధీనం




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ లోని మదీనా మసీద్ వెనుక వైపు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారు జామున పోలీసులు ఇంటింటిని తనిఖీచేసి రికార్డులు లేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ దగ్గర పడుతున్న నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికల గురించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు ప్రతి ఇంటి పరిసరాలను విస్తృతంగా తనిఖీ చేశారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తే, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్డన్ సెర్చ్‌లో పట్టణ, రూరల్ ఎస్సైలు షేక్ అబ్దుల్ రెహమాన్, వెంకటేశ్వర నాయక్, పట్టణ, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## న్యాయవాది పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

### - ఆస్తి వివాదం నేపథ్యమే కారణం




అగ్ని న్యూస్,మార్కాపురం: న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు మార్కాపురం పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్లో ఈనెల 25న రాత్రి రసూల్ అనే న్యాయవాది పై నిషాద్ మహమ్మద్ అనే వ్యక్తి గొడ్డలితో దాడి చేశాడని, ఆస్తుల వివాదానికి సంబంధించిన ఓ కేసులో న్యాయవాది రసూల్ పై కక్ష పెంచుకొని దాడికి పాల్పడినట్లు విచారణలో తేలినట్లు ఎస్సై తెలిపారు.నిందితుడిని కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించారు.

## కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించాలి

### - జ్వర పీడితులను గుర్తించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలి

### - వైద్యాధికారి డాక్టర్ రవి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఆరోగ్య ఆశా కార్యకర్తలు కాలానుగుణ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో డాక్టర్ రవి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని కావున సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని కావున జ్వర పీడితులను గుర్తించి వారిని వీలైనంత మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పంపించాలని సూచించారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు ప్రతి ఇంటిని సందర్శించి జ్వర పీడితులు ఉన్నచో రక్తనమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఆరోగ్య,ఆశ కార్యకర్త తమ సచివాలయ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ రుతుక్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించి సూచనలు చేశారు. చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని మంచినీరు ఎక్కువగా తాగాలని పోషకాహారం తీసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్, హెల్త్ సూపర్వైజర్ సుభాని ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్ళీ జగనే సిఎం కావాలని

### - యంపి,ఎమ్మెల్యేల గెలుపు కోసం సోషల్ మీడియా సభ్యుల పాదయాత్ర



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మరో సారి జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలవాలని పుల్లల చెరువు సోషల్ మీడియా టీం సభ్యులు సోషల్ మీడియా ఆధ్వర్యంలో పుల్లలచెరువు నుండి శ్రీశైలం దాకా చేపట్టిన పాదయాత్ర కార్యక్రమాన్ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉడుముల శ్రీనివాస రెడ్డి వారి సతీమణి అరుణమ్మ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల సీనియర్ నాయకులు కొర్లకుంట జానకి రఘు , యంపిపి కందుల వెంకటయ్య , సచివాలయాల కన్వీనర్ దోమకాల వేంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి రోసిరెడ్డి ,కుడుముల కాశయ్య , యం ఎల్ ఓ వాసు , పుల్లల చెరువు షర్మిల ,చిలకల యోగిరెడ్డి ,ఆవుల నాసర్ రెడ్డి ,ద్వరకచర్ల నాసర్ రెడ్డి , నారు బంగారు రెడ్డి , భుమిరెడ్డి వీర రెడ్డి డి పి యల్లయ్య ,మల్లెల వెంకట రెడ్డి , జొన్నలగడ్డ పెద్ద చెన్నయ్య ,పోసాని బుషణం ,నారు వెంకట నారాయణ రెడ్డి, లింగంగుంట్ల ప్రసాద్, కొమిరెసెట్టి నాగరాజు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు.

## రెవెన్యూ అధికారుల ఆదేశాలు బేఖాతర్

### - గిద్దలూరు టౌన్ లోనే మట్టి మాఫియా ఆగడాలు




అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలో మట్టి మాఫియా మీద వరస కథనాలతో పత్రికలలో మీడియాలలో వార్తలు రావడంతో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరడంతో ఇప్పటికే రెవెన్యూ అధికారులు స్పెషల్ అధికారులను నియమించారు. అయినప్పటికీ పట్టపగలే యదేచ్ఛగా మట్టి మాఫియా మట్టిని రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్పెషల్ గా నియమించిన అధికారులు ఎక్కడ ఉన్నారో ఏం చేస్తున్నారో ఎవరికి అంతు చిక్కడం లేదు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### - నివాళులు అర్పించిన ముత్తుముల



ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అశోక్ రెడ్డి, ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింపచేసిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో అభివృద్ధిసంక్షేమానికి పునాదులు వేసిన ప్రజా నాయకుడు తారకరామారావు అని,వారి అడుగు జాడల్లో నారా చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పించే దిశగా ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

## 10 వ తరగతి పరీక్ష పేపర్లు దిద్దడం లో లోపాలు

### - 96 మార్కులకు 40 వేసిన వైనం




అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 2024 బ్యాచ్ విద్యార్థిని సయ్యద్ అర్షియా భానుకు అన్ని సబ్జెక్టులలో సరాసరి 100,99 మార్కులు వచ్చాయి కానీ హిందీ సబ్జక్టులో 100/40 వచ్చాయి. రిజల్ట్స్ వచ్చిన వెంటనే హిందీలో వచ్చిన మార్కులు చూసి నివ్వెరపోయి, కలత చెంది భాధ పడింది. అన్ని సబ్జెక్టులను బాగా రాశానని అయినా హిందీలో తక్కువ మార్కులు వచ్చిన విషయాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్ వలి, కరస్పాండెంట్ పి ప్రకాశరావు లకు తెలిపింది. వారు విద్యార్థినిని సముదాయించి రీ వ్యాల్యూషన్ కోసం బోర్డుకు దరఖాస్తు చేశారు.మంగళవారం రీ వ్యాల్యూషన్ రిజల్ట్స్ వచ్చాయి. హిందీలో 100/96 మార్కులు వచ్చాయి. దీంతో మొత్తం 600/592 గా మార్కాపురం పట్టణంలో రెండవ ర్యాంక్ సాధించగా ఈ సందర్భంగా స్కూల్ వారు అభినందించారు. స్కూల్ యాజమాన్యం చూపిన చొరవ, ఆదరాభిమానాలను వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ సి బోర్డు యొక్క ఘణకార్యాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం మానుకోవాలని వ్యాల్యూషన్ చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం - ఏ ఈ.రమేష్ బాబు

అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని బి.చెర్లోపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ రమేష్ బాబు తెలిపారు.ప్రజలు సహకరించాలని రమేష్ బాబు కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలోని కంభం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు  బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి   మహిళల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ముఖ్యమంత్రి. కీ.శే. నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన స్థానిక తర్లుపాడు గ్రామంలో ఎన్టీఆర్ యూత్, టీడీపీ యువత ఆధ్వర్యంలో నట సార్వ భౌముడు తెలుగు వారి కీర్తిని పెంచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్బంగా 10మంది పేదలకు నిత్యావసర సరుకులు వారి ఇంటివద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ యువత షేక్ అఫ్రోజ్ బ్రదర్స్,పిన్నిక నానీ, పొదిలి కృష్ణ, వనపర్తి నాగేంద్ర, గోసు సాయి కృష్ణ,మెండెం కాశీకొండలు తదితరులు పాల్గొన్నారు.


జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్
శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు
హనుమాన్ జయంతి సందర్భముగా
20 అడుగుల భారీ
హనుమాన్ విగ్రహంతో
అంగరంగ వైభవంగా...
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి శనివారం
హనుమాన్
శోభాయాత్ర
ది. 01-06-2024
శనివారం సా॥ 4 గం॥లకు
మార్కాపురం పట్టణంలో
తర్లుపాడు రోడ్ నందు గల
ఆంజనేయస్వామి దేవాలయం
నుండి శోభాయాత్ర ప్రారంభమగును.
జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్


... Enter to Learn – Leave to Serve ...
ANDHRA KESARI VIDYA KENDRAM
AKVK
Junior, Degree & P.G. College
PRIVATE COLLEGE
క్రమశిక్షణాయుతమైన విద్యకు ఖచ్చితమైన భరోసా...
Anjaiah Road, Ongole, Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188
ADMISSIONS OPEN
2024-2025
INTERMEDIATE
M.P.C
Bi.P.C
M.E.C
C.E.C
H.E.C
M.L.T
DEGREE COURSES
B.Sc
B.C.A
B.Com
B.A
PG COURSES
M.Sc
M.Com







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)